ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేది: 22.05.2025 సమయం: 13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. అమృత్ భారత్ స్టేషన్ల పథకం కింద పునరాభివృద్ధి చేసిన బేగంపేట కరీంనగర్, వరంగల్ రైల్వే స్టేషన్లతో పాటు దేశ వ్యాప్తంగా 103 రైల్వే స్టేషన్లను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ వర్చువల్ గా ప్రారంభించారు.
2. హైదరాబాద్ నుండి - యాదగిరి గుట్ట వరకు ఎంఎంటీఎస్ రెండవ దశ పనులను 400 కోట్ల రూపాయలతో చేపట్టనున్నట్టు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు.
3. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడానికి తెలంగాణ ప్రభుత్వం పెద్ద ఎత్తున కార్యక్రమాలను చేపట్టిందని మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క తెలిపారు.
4. రాష్ట్రంలో నిన్న కురిసిన వర్షాల కారణంగా మార్కెట్ యార్డులు, కల్లాల్లోని ధాన్యం తడిసి రైతులకు భారీ నష్టం వాటిల్లింది.

.................................................

**Amrit Bharat Stations - Begumpet:**

అమృత్ భారత్ స్టేషన్ల పథకం కింద పునరాభివృద్ధి చేసిన బేగంపేట కరీంనగర్, వరంగల్ రైల్వే స్టేషన్ల ను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ వర్చువల్ గా ప్రారంభించారు. దక్షిణ మధ్య రైల్వేలో మహిళలు మాత్రమే నిర్వహించే మొట్టమొదటి రైల్వేస్టేషన్ బేగంపేట స్టేషన్ కావటం విశేషం. ఈ సందర్భంగా కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి మాట్లాడుతూ, వచ్చే ఏడాదిలో రాష్ట్రంలోని 40 రైల్వే స్టేషన్ల అభివృద్ధి పనులు పూర్తవుతాయన్నారు. రాష్ట్రం లో

రైల్వేల అభివృద్ధి పనులకు ఐదు వేల కోట్ల రూపాయిలు ఖర్చు చేస్తున్నామన్నారు. హైదరాబాద్ నుండి యదగిరిగుట్ట కు MMTS రెండోదశకు 400 కోట్ల రూపాయిలతో పనులు చేపట్టనునట్లు చెప్పారు. రైలు ప్రమాదాల నివారణ కోసం చేపట్టిన "కవచ్ ప్రాజెక్టు" కింద ఇప్పటికే రాష్ట్రంలో 600 కిలోమీటర్లు పూర్తయిందని, కొమరవల్లి రైలు స్టేషన్ ఈ ఏడాది దసరా నాటికి అందుబాటులోకి వస్తుందన్నారు.

**( Soundbyte- Kishan Reddy)**

రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట రెడ్డి మాట్లాడుతూ, ఘట్కేసర్ నుంచి యదగిరిగుట్ట వరకు MMTS రెండవ దశ సేవలను పొడిగించటానికి కేంద్రం చొరవ చూపటం పట్ల హర్షం వ్యక్తంచేశారు. ఈ మార్గంలోని ఇతర స్టేషన్ల ను కూడా అభివృద్ధి చేయాలని, అందుకు అవసరం అయిన పనులను వేగంగా చేపట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. అంతకు ముందు దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అనిల్ కుమార్ జైన్ మాట్లాడుతూ, రాష్ట్రంలోని మూడు రైల్వే స్టేషన్లలో ఏర్పాటు చేసిన ఆధునిక సదుపాయాలను వివరించారు.

(MSL)

**WARNGAL – KADIAYAM KAVHYA**

అమృత్ భారత్ స్టేషన్ పథకంలో భాగంగా పునరాభివృద్ధి చెందిన వరంగల్ రైల్వేస్టేషన్ ను ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వర్చువల్ గా ప్రారంభించారు . ఈ సందర్భంగా వరంగల్ రైల్వేస్టేషన్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కేంద్ర భారీ ఉక్కు పరిశ్రమల శాఖ మంత్రి భూపతి శ్రీనివాస రాజు, రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్, ,ఎంపీ లు డీకే అరుణ,ఈటల రాజేందర్, కడియం కావ్య, నగర మేయర్ గుండు సుధారాణి,ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో వరంగల్ ఎంపీ కడియం కావ్య మాట్లాడుతూ రైల్వే స్టేషన్ల అభివృద్ధికి కృషి చేస్తున్న కేంద్రానికి కృతజ్ఞతలు తెలిపారు.వరంగల్, కాజీపేట రెండు రైల్వే స్టేషన్లు అమృత్ భారత్ పథకంలో భాగంగా అభివృద్ధి కావటం శుభసూచకం అని అన్నారు.

**సౌండ్ బైట్ : కడియం కావ్య**

**HEALTH MINISTER**

భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులకు మంత్రి దామోదర రాజనర్సింహ సూచించారు. అన్ని హాస్పిటళ్లలో డాక్టర్లు, సిబ్బంది అందుబాటులో ఉండాలని ఆదేశించారు. అత్యవసర పరిస్థితుల్లో వచ్చే రోగులకు, గర్భిణులకు తక్షణమే వైద్య సేవలు అందించాలని, ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.

(PN)

**TS RAINS**

ద్రోణి ప్రభావంతో తెలంగాణలో రాగల ఐదు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. నిన్న రాష్ట్ర వ్యాప్తంగా పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురిశాయని, ఈ క్రమంలో హైదరాబాద్ తో సహా కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం జిల్లాల్లో ఈ రోజు కూడా అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. మిగతా జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని చెప్పింది. (PN)

**SHILPARAMAM**

హైదరాబాద్ లోని శిల్పారామాన్ని మిస్ వరల్డ్ కంటెస్టెంట్లు ఈ రోజు ఉదయం సందర్శించారు. వారికి సంప్రదాయ నృత్యాలతో ఘన స్వాగతం లభించింది. శిల్పారామంలో పర్యటిస్తూ అక్కడి కళా వస్తువులను తిలకించారు. బతుకమ్మ, కోలాటం ఆడారు. కాగా ఈ నెల 10న ప్రారంభమైన మిస్ వరల్డ్ పోటీలు ఈ నెల 31 వరకు జరగనున్నాయి. ఈ సందర్భంగా రాష్ట్రంలోని పర్యాటక ప్రాంతాలను అధికారులు వారికి చూపిస్తున్నారు.

**MISS WORLD**

సరూర్ నగర్ లోని విక్టోరియా మెమోరియల్ హోమ్ ను 107 మంది మిస్ వరల్డ్ కంటెస్టెంట్స్ ఈ రోజు సందర్శించారు. 1903 సంవత్సరంలో ఆరవ నిజాం మీర్ మహబూబ్ అలీ ఖాన్

బహదూర్ నిర్మించిన ఈ అద్భుత విక్టోరియా హోమ్ లో ప్రస్తుతం ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాల నడుస్తోంది. ఈ విక్టోరియా హోమ్ ను సందర్శించిన మిస్ వరల్డ్ కంటెస్టెంట్స్ హోమ్ లో ఉండే విద్యార్థులతో సమావేశమయ్యారు. హోమ్ లోని పిల్లలకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కంప్యూటర్ లాబ్ ను కంటెస్టెండ్ ప్రారంభించారు. హోమ్ ను సందర్శించిన వారిలో యూరప్ కు చెందిన 33 దేశాల కాంటెస్టర్లు, అమెరికా 20, కరీబియన్ 9, ఆఫ్రికా 23 ఆసియాదేశాలకు చెందిన 22 మంది కాంటెస్టర్లు ఉన్నారు. (PN)

**KONDAGATTU**

హనుమాన్ జయంతి సందర్భంగా ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కొండగట్టు కు భక్తులు భారీగా తరలి వస్తున్నారు. స్వామివారిని దర్శించుకునేందుకు వర్షంలోనూ కాలినడకన కొండగట్టుకు చేరుకుంటున్నారు. ఆంజనేయస్వామి మాలధారులు దీక్షా విరమణ చేస్తున్నారు. ఆలయం క్యూలైన్లలో భక్తులు బారులు తీరారు. (PTC)

**BHADRADRI**

హనుమాన్ జయంతి సందర్భంగా భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెల్లవారుజాము నుంచే భక్తులు వేలాదిగా తరలివచ్చి స్వామివారిని దర్శించుకుంటున్నారు. పెరిగిన భక్తుల రద్దీకి అనుగుణంగా దేవస్థానం అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. (PTC)

**INTER EXAMS**

తెలంగాణ ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ పరీక్షలు ఈ ఉదయం రాష్ట్ర వ్యాపంగా ప్రారంభమయ్యాయి. మొదటి సంవత్సరం పరీక్షలకు 2.,66 లక్షల మంది, ద్వితీయ సంవత్సరం పరీక్షలకు 1.47 లక్షల మంది విద్యార్థులు హాజరవుతున్నారు. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు మొదటి సంవత్సరం, మధ్యాహ్నం 2.30 నుండి 5.30 గంటల వరకు రెండవ సంవత్సరం విద్యార్థులకు పరీక్షలు రాస్తున్నారు. ఈ నెల

29 వరకు పరీక్షలు జరగనున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా 892 పరీక్షా కేంద్రాల వద్ద నిషేధాజ్ఞలు కొనసాగుతున్నాయని ఇంటర్మీడియెట్ బోర్డు తెలిపింది. మాల్‌ప్రాక్టీస్‌కు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ప్రకటించింది.

**KISHAN REDDY**

తెలంగాణలో రైల్వేల అభివృద్ధిని వేగంగా ముందుకు తీసుకెళ్తున్నామని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. బేగంపేట, కరీంనగర్, వరంగల్‌లో అత్యాధునికంగా తీర్చిదిద్దిన అమృత్ భారత్ స్టేషన్ల ప్రారంభోత్సవంలో ఆయన మాట్లాడారు. బేగంపేట రైల్వే స్టేషన్‌లో మహిళలే పని చేయబోతున్నారని తెలిపారు. దేశంలో 1,300 రైల్వేస్టేషన్లను అభివృద్ధి చేయాలని కేంద్రం నిర్ణయించిందన్నారు. ప్రమాదాలు జరగకుండా దేశంలో కవచ్ టెక్నాలజీని తీసుకొచ్చినట్లు తెలిపారు. తెలంగాణలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. సుమారు 80 వేల కోట్ల రూపాయల విలువైన పనులకు సంబంధించి ప్రణాళికలు చేస్తున్నామని చెప్పారు. దసరా రోజున కొమురవెల్లి రైల్వేస్టేషన్‌ను ప్రారంభిస్తామన్నారు. ఎంఎంటీఎస్ రెండో ఫేజ్‌ను ప్రధాని మోదీ ప్రారంభించారని, యాదగిరి గుట్టకు కూడా ఎంఎంటీఎస్ పనులు ప్రారంభిస్తామని కేంద్ర మంత్రి తెలిపారు.

**PM RAILWAYS**

అమృత్ భారత్ స్టేషన్ పథకంలో భాగంగా అత్యాధునికంగా తీర్చిదిద్దిన 18 రాష్ట్రాల్లోని 103 అమృత్ భారత్ రైల్వే స్టేషన్లను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ రాజస్థాన్ నుంచి వర్చువల్‌గా ప్రారంభించారు. హైదరాబాద్‌లోని బేగంపేటతో పాటు కరీంనగర్, వరంగల్ రైల్వేస్టేషన్లను, ఏపీలోని సూళ్లూరుపేట అమృత్ భారత్ స్టేషన్‌ను కూడా ప్రధాన మంత్రి ప్రారంభించారు. బేగంపేట రైల్వే స్టేషన్ ను 26. 55 కోట్లు, కరీంనగర్ స్టేషన్ ను 25.85 కోట్లు, వరంగల్ స్టేషన్ ను 25.41 కోట్ల రూపాయల వ్యయంతో ఆధునీకరించారు. హైదరాబాద్ బేగంపేటలో జరిగిన కార్యక్రమంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, కరీంనగర్ లో

జరిగిన కార్యక్రమంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ , రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, వరంగల్ లో జరిగిన కార్యక్రమంలో కేంద్ర మంత్రి భూపతి శ్రీనివాస రాజు, రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

( SHANKAR)

**BANDI SANJAY**

తెలంగాణలో రైల్వే ప్రాజెక్టులకు అత్యధిక ప్రాధాన్యతనిస్తున్నామని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. కరీంనగర్ లో జరిగిన కార్యక్రమంలో మంత్రి మాట్లాడారు. గత 11 ఏళ్లలో తెలంగాణలో 20కి పైగా రైల్వేప్రాజెక్టులు చేపట్టామన్నారు. దాదాపు 42 వేల 119 కోట్ల రూపాయల విలువైన రైల్వే పనులు ప్రస్తుతం వివిధ దశల్లో కొనసాగుతున్నాయన్నారు. ఈ ఒక్క ఆర్థిక సంవత్సరంలోనే కేంద్ర బడ్జెట్ లో తెలంగాణ రైల్వే ప్రాజెక్లులకు 5 వేల 337 వేల కోట్ల రూపాయలు కేటాయించామన్నారు.

బైట్ .............

(PTC)

**RAIN DAMAGE**

రాష్ట్రంలో నిన్న కురిసిన వర్షాల కారణంగా మార్కెట్ యార్డులు, కల్లాల్లోని ధాన్యం తడిసి రైతులకు భారీ నష్టం వాటిల్లింది. రోడ్లపై, కల్లాల్లో ఆరబోసిన ధాన్యం కొట్టుకుపోయింది. వరంగల్, సూర్యాపేట, మహబూబాబాద్, మహబూబ్‌నగర్, నల్గొండ, అసిఫాబాద్, నిర్మల్ జిల్లాల్లో పెద్ద ఎత్తున ధాన్యం తడిసి ముద్దయింది. హైదరాబాద్ తో పాటు, పలు జిల్లాల్లో విస్తారంగా వానలు పడటంతో రహదారులు జలమయమయ్యాయి. పలుచోట్ల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. పిడుగుపాటుకు పలు ప్రాంతాల్లో మూగ జీవాలు మృత్యువాత పడ్డాయి. (PTC,s)

**SEETHAKKA**

మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడానికి తెలంగాణ ప్రభుత్వం పెద్ద ఎత్తున కార్యక్రమాలను చేపట్టిందని మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క

తెలిపారు. వ్యాపార రంగంలో మహిళలను ప్రోత్సహించడం ద్వారా ఆర్థిక పరిపుష్టి కల్పించడం జరుగుతుందని అన్నారు. ఇందిరా మహిళా శక్తి బజార్ ను సందర్శించిన మిస్ వరల్డ్ పోటీదారులను ఉద్దేశించి మంత్రి ప్రసంగించారు. మహిళా ప్రగతి - సమాజ ప్రగతి అన్న రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ ఆశయాన్ని ఆచరణలో చేసి చూపిస్తున్నామని మంత్రి తెలిపారు. ఇటీవలి కాలంలో మహిళలు అన్ని రంగాల్లో రాణించడం హర్షనీయ పరిణామం అన్నారు.

**PM ADDRESS**

ఆపరేషన్ సిందూర్ ద్వారా ఉగ్రవాదులను తుదముట్టించామని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తెలిపారు. 18 రాష్ట్రాల్లో అత్యాధునికంగా తీర్చిదిద్దిన 103 అమృత్ భారత్ స్టేషన్లను రాజస్థాన్ నుంచి వర్చువల్గా ప్రారంభించిన సందర్భంగా ప్రధాన మంత్రి మాట్లాడారు. ఆపరేషన్ సిందూర్ పట్ల దేశ ప్రజలంతా గర్వపడుతున్నారని అన్నారు. త్రివిధ దళాలు చక్రవ్యూహాలు పన్ని శత్రువులను ఉక్కిరిబిక్కిరి చేశాయని తెలిపారు..

**బైట్ .............**